www.prajasakti.com
ప్రజాశక్తి

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- కడియం

కడియం మండలం కడియపు లంకలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన పల్లి కుమారి కుటుంబానికి ఆ గ్రామ సర్పంచ్ పాలంశెట్టి రాంజీ రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం సర్పంచ్ జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా వచ్చే సాయానికి కృషి చేస్తామని రాంజీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఎంపిపి పంతం గణపతి, జనసేన నాయకులు బోడపాటి రాజేశ్వరి, పుల్లా రామన్న, కట్టా శివ తదితరులు ఉన్నారు.

కులగణనలో పారదర్శకత అవసరం

ప్రభుత్వ ఉద్యోగులతోనే నిర్వహించాలి
ఇది చారిత్రాత్మకం : మంత్రి వేణు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కుల గణనలో పారదర్శకత అవసరమని, ప్రభుత్వ ఉద్యోగులతోనే కులగణనను నిర్వహించాలని, ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని మంజీర హోటల్ సమావేశ మందిరంలో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన ప్రతినిధులు, అధికారులు, మేధావులతో ప్రాంతీయ కులగణన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో పేదలకు సామాజిక న్యాయం చేయాలనే ఆలోచనతో సమగ్ర కుల గణనకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకుల ఆలోచనలను, సూచనలు, సలహాలను పరిగణలోనికి తీసుకునేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బిసిలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ వాటిని పొందలేక పోతున్నారన్నారు. దీంతో సమగ్ర కులగణన సర్వేకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకోసం ఏడు నెలలుగా కసరత్తు చేసి అందరికీ సమన్యాయం చేసే దిశలో సర్వే ప్రక్రియకు రూపకల్పన చేశామన్నారు. ఎక్కడా అవినీతి లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 723 కులాలు ఉన్నాయన్నారు. సమ న్యాయం కోసం మాత్రమే ఈ సర్వేను చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 ప్రాంతాల్లో కులగణనపై ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. తొలి సమావేశంలో సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో నిర్వహించుకోవడం హర్షనీయమన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ కులగణనపై తొలి ప్రాంతీయ సదస్సులో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు నాయకులు ఇచ్చిన సూచనలు, సలహాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ఇంకా ఏమైనా సూచనలు సలహాలు ఉంటే కలెక్టరేట్‌లో అందించాలన్నారు. సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర కులగణన స్వాగతనీయమన్నారు. కులాల దామాషా ప్రకారం వారికి రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు. బిసిలకు భవిష్యత్తులో రాజకీయంగా, సామాజికంగా దోహదపడేందుకు కుల గణన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ పదవులు, విద్యా, ఉద్యోగ, సామాజిక న్యాయం చేసే అవకాశం కుల గణన ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. కుల గణన ద్వారా సమగ్ర సమాచారం సేకరించడం కోసం వేదిక కావాలని పేర్కొన్నారు. ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ సమగ్ర కులగణన సర్వే పట్ల ప్రజలు సానుకూలత దృక్పథంతో ఉన్నారని, మరింతగా పేద, నిరుపేద వర్గాలకు అండగా నిలిచేందుకు ఈ సర్వే ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో బుడ్డి జార్జ్ ఆంథోని, డాక్టర్ అనసూరి పద్మలత, దేవారి అంజలి, జువ్వల రాంబాబు, పాక సత్యనారాయణ, దొడపాటి సుధాకర్, ఇళ్ల శివ ప్రసాద్, బండి విజయ భాస్కరరావు, మోషే సోము, కె. సంజీవరావు, దేవర సత్యనారాయణ, అశోక్ కుమార్ జైన్, దారం ఏసురత్నం, దేవరకొండ వెంకటేశ్వర్లు,కోరుకొండ చిరంజీవి, సూర్య చంద్ర యాదవ్, పడగల ప్రసాద్, పిల్లి డేవిడ్ కుమార్, సుందరపల్లి గోపాలకృష్ణ, జెసి ఎన్.తేజ్‌భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, ఆర్‌డిఒలు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

మహేంద్ర మృతికి నిరసనగా ధర్నా

హోం మంత్రి రాజీనామా చేయాలి
సిపిఎం, సిపిఐ నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

దళిత యువకుడు బొంత మహేంద్ర మృతికి నిరసనగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నగరంలోని శ్యామలసెంటర్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు మహేంద్ర మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని, నైతిక బాధ్యత వహిస్తూ హోం మంత్రి రాజీనామా చేయాలని, మహేంద్ర మృతిపై సమగ్ర విచారణ చేయాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని నినదించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు టి.అరుణ్, తాటిపాక మధు మాట్లాడారు. కొవ్వూరు మండలం దొమ్మేరులో ఫ్లెక్సీ వివాదం నేపథ్యంలో బొంత మహేంద్రను ఈనెల 13న కొవ్వూరు ఎస్ఐ భూషణం స్వయంగా పోలీస్ స్టేషన్ తీసుకెళ్లాడని కుటుంబ సభ్యులు చెబుతున్నార న్నారు. స్టేషన్‌కు తీసుకెళ్లి అవమానించడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడన్నారు. ఈ నేపథ్యంలో మహేంద్ర ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. హోం మంత్రి సొంత నియోజకవర్గంలోనే దళితులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ హోం మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నడూ లేనంతగా తూర్పుగోదావరి జిల్లాలోనే దళితులపై ఎక్కువగా దాడులు జరుగుతున్నాయన్నారు. మృతుని కుటుంబానికి కనీసం రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీల నాయకులను గృహనిర్బంధం చేయడం దారుణమన్నారు. అధికార పార్టీలోని దళిత నాయకులకే రక్షణ లేకపోవడం శోచనీయమన్నారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి.కొండలరావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, సీనియర్ నాయకులు ఎస్ఎస్.మూర్తి, జట్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, అధికార పార్టీ సభ్యులు ఆర్.వెంకట్రావు జి.వెంకట్రావు కాళ్ల అప్పలనాయుడు, నల్ల రామారావు మహిళా సమాఖ్య జిల్లా కో కన్వీనర్ ఎం.ముత్యాలు, ఎఐఎస్ఎఫ్ నగర కన్వీనర్ ఎం.స్టాలిన్, సిపిఎం నాయకులు ఐ.సుబ్రహ్మణ్యం, వి.రాంబాబు, బి.రామకృష్ణ, సోమేశ్వరావు, రుద్ర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహేంద్ర మృతికి కారకులను శిక్షించాలి

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి- కొవ్వూరు రూరల్

కొవ్వూరు మండలం దొమ్మేరులో దళిత యువకుడు బొంత మహేంద్ర ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తల్లి శ్రీదేవిని ఓదార్చారు. ఘటనపై ఆరా తీశారు. మహేంద్రపై ఉద్దేశపూర్వకంగానే కేసులు పెట్టించారని ఆమె మాల్యాద్రి దృష్టికి తీసుకొచ్చారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తన కుమారుడిని స్వయంగా ఎస్ఐ వచ్చి స్టేషన్‌కు తీసుకెళ్లి అవమానించారని వాపోయింది. తన కుమారుని మరణానికి కారణమైన ముదునూరి నాగరాజు, బలుపో సతీష్‌లను అరెస్టు చేయాలన్నారు. ఆ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడారు. వైసిపి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరంలో దళిత యువకునికి శిరోముండనం చేశారని, ఎంఎల్‌సి అనంతబాబు దళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేశాడన్నారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దొమ్మేరు ఘటన హోం మంత్రి సొంత నియోజకవర్గంలోనే జరగడం శోచనీయమన్నారు. తన కులానికి చెందిన తన పార్టీ కార్యకర్త తన శాఖలో బలవన్మరణానికి గురైన ఘటనకు హోం మంత్రి వనిత నైతిక బాధ్యత వహించాలన్నారు. దొమ్మేరు ఘటనలో ఘటనలో దోషులకు బెయిల్ మంజూరు చేయకుండా కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి. ఆయన వెంట కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర బాబు తదితరులున్నారు.

యుటిఎఫ్ సీతానగరం మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - సీతానగరం

యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నికైంది. కాటవరం సంజీవపురం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండల అధ్యక్షునిగా జివిఎల్.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.పాపారావు, గౌరవ అధ్యక్షులుగా మన్యం పాశియ్య, సహాధ్యక్షులుగా కె.నాగేశ్వరరావు, కె.విజయలక్ష్మి, కోశాధికారిగా పి.సూరిబాబు, ఆడిటర్‌గా ఎస్.రాజు, మరికొంత మంది కార్యదర్శులుగా, జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నియ్యారు. ఈ నెల 19న కోరుకొండలో జరగబోయే జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని షరీఫ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీమణి, ఆర్‌పి.దేవవాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి ట్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కామరాజుపేటలో జడ్‌పిహెచ్ స్కూల్ సమీపంలో రూ.3 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించిన సత్య సాయిబాబా జిఎల్‌ఆర్ వాటర్ ట్యాంకును ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, గ్రామస్తుల సౌకర్యార్థం ఈ ట్యాంకును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, సుంకర వీరబాబు, దాసరి రమేష్, సర్పంచ్ అడపా వెంకట్రావు, మజ్జురి అప్పారావు, సొసైటీ చైర్మన్ పిడిఎం.సతీష్, సింబోతుల శ్రీనివాస్, సింబోతుల అచ్చిరాజు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి- గోకవరం

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గోకవరం సంజీవయ్య నగర్ కు చెందిన బాతు కుమారి, డొంకా రఘుపతమ్మలకు శుక్రవారం జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు తండ్రి జ్యోతుల రామస్వామి ఒక్కొక్కరికి రూ.5 వేలు, 25 కేజీల బియ్యం, కూరగాయలు, ఇతర సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఎవరికి ఇబ్బందులు తలెత్తినా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, చింతల అనిల్‌కుమార్, బిజ్జి రాజు, మచ్చ మోహన్, అంబటి ప్రసన్న, తోలేటి రాంప్రసాద్, బదిరెడ్డి మెహర్ బాబా పాల్గొన్నారు.

పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - గోపాలపురం

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న యశ్వంత్‌కుమార్

పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని గుంటూరు పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ అన్నారు. శుక్రవారం గోపాలపురం టుబాకో బోర్డులో గుంటూరు టొబాకో బోర్డ్ నూతన చైర్మన్‌గా యశ్వంత్ కుమార్ ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టారు. అందులో భాగంగా ఉత్తరాది తేలిక నేలల పొగాకు రైతులు, అధికారులు, సిబ్బందితో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఎక్కడా లేనివిధంగా పొగాకు పంటపై మాత్రమే 18 శాతం జిఎస్‌టి విధిస్తున్నారని పలువురు రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జిఎస్‌టిని తొలగించాలని కోరారు. అధిక దిగుబడి లభించే పొగాకు విత్తనాలు అందించాలని కోరారు. ఎస్ఒపి సబ్సిడీపై అందించాలని, ఎరువులు కొరత లేకుండా చూడాలన్నారు. పంటలకు అవసరమయ్యే పురుగు మందులు బోర్డు ద్వారా అందించాలన్నారు. ఖర్చు అధికమైందని పొగాకు గిట్టుబాటు ధర లభించే విధంగా చూడాలన్నారు. రాజమహేంద్రవరంలో ఉన్న రీజనల్ మేనేజర్ కార్యాలయాన్ని గోపాలపురం పొగాకు బోర్డు ఆవరణలోనే ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై చైర్మన్ యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది అంతర్జాతీయ కొరత కారణంగా అవకాశాలను బట్టి పొగాకు మంచి గిట్టుబాటు ధర లభించిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా నాణ్యమైన పొగాకును పండిస్తే మంచి గిట్టుబాటు ధర పొందే అవకాశం టుందన్నారు. ఎన్‌ఎల్ఎస్‌లో పండించే పంటలకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. జిఎస్‌టి ఆర్థిక శాఖ పరిధిలో ఉందని, వారి దృష్టికి సమస్యను తీసుకెళ్తానన్నారు. అనంతరం వేళ్లచింతలగూడెం, పెద్దాపురం గ్రామాల్లో పొగాకు తోటలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం జివిఎల్‌కె.ప్రసాద్, ఎఎస్.ప్రశాంత్, రైతు సంఘ అధ్యక్షులు పిన్నమనేని మధుమోహన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, పిన్నమనేని జగదీష్, ఇల్లూరి రాంబాబు, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, గాంధీ, రెడ్డిబాబు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత, తులసి, తదితరులు

డిసెంబర్ 10 న చిత్రలేఖనం పోటీలు

పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దామెర్ల రామారావు సపాద శత(125వ) జయంతి వేడుకల్లో భాగంగా గోదావరి బాలోత్సవం, మాదేటి రాజాజీ ఆర్ట్ అకాడమీ, గోదావరి జిల్లాల కార్టూనిస్టల సంఘం, ఫోరం ఫర్ ఆర్టిస్టల సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 10న రాజమహేంద్రవరం నగర స్థాయిలో చిత్రలేఖనం పోటీలు జరుగనున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.తులసి మాట్లాడారు. రాజమహేంద్రవరం నగరంలో విద్యార్థులకు పెద్ద ఎత్తున చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో రెండవ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనొచ్చన్నారు. ఎటువంటి ప్రవేశరుసుము లేదని, ఆసక్తి కలిగిన ప్రతిఒక్కరు ఈ పోటీల్లో పాల్గొనచ్చని ఆమె తెలిపారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారితో పాటూ పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రశంసాపత్రం అందిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనేవారు 9347199131, 9642489244, 9393389458, 9441461052 నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పేరు, తరగతి, స్కూల్ పేరుతో వాట్సాప్ మెసేజ్ పెట్టాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కార్యక్రమం నిర్వాహకులు పి.మురళీకృష్ణ, రవికాంత్, కార్టూనిస్ట్ శేఖర్, డాక్టర్ చైతన్య శేఖర్, జార్జి ప్రసాద్ పాల్గొన్నారు.

మహేంద్ర మృతిని రాజకీయం చేయడం తగదు

హోం మంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు రూరల్ మండలం దొమ్మేరులో జరిగిన పరిణామాలపై తనకు ఎలాంటి సంబంధం లేకున్నా కొంతమంది బొంతా మహేంద్ర మరణాన్ని స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకోవడం అత్యంత బాధాకరమని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. శుక్రవారం ఆమె క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దొమ్మేరు పరిణామాలను సిఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహేంద్ర మరణంపై ముఖ్యమంత్రి సిఐడి విచారణకు ఆదేశించారని తెలిపారు. మహేంద్ర మరణంపై తనను నిందించడం చాలా మనస్థాపానికి గురయ్యానని తెలిపారు. మహేంద్ర మరణంలో తాను ఏ విధంగా కారకులు అవుతానని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కొనలేక జనసేన పార్టీ వారు ఇలా కుట్ర చేస్తున్నారన్నారు. నవంబర్ 13న జడ్‌పిటిసి బొంతా వెంకటలక్ష్మి కూడా తనతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారని, ఆమె భర్త నుంచి ఫోన్ వస్తే ఫ్లెక్సీల వివాదంలో అబ్బాయిని పోలీసులు తీసుకెళ్తున్నారని చెప్పారని వివరించారు. వెంటనే తన పిఎతో ఫోన్ చేయించి ఇంటికి పంపించామన్నారు. తర్వాత ఏం జరిగిందో జడ్‌పిటిసి తనకు తెలియజేయలేదన్నారు. మహేంద్ర పాయిజన్ తీసుకున్నారని నాయకుల ద్వారా తెలిసిందన్నారు. బొల్లినేని ఆసుపత్రి డాక్టర్‌కి తాను స్వయంగా ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని మాట్లాడాన్నారు. విజయవాడకు తరలించిన విషయం తెలియదన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే లేనిపోని కల్పితాలతో మాట్లాడటం సరికాదన్నారు. సిఐడి విచారణతో త్వరలోనే నిజాలు అందరికీ తెలుస్తాయన్నారు.

110 మందికి కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని పెద్దేవంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 110 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.వీరభద్రరావు మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిడదవోలు శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ ఆసుపత్రి వైద్యులు నాగరాజు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. 20 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని గుర్తించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు మార్ని బుజ్జి, వైసిపి నాయకులు తోట రామకృష్ణ, హెచ్ఎం నాగేంద్ర, ఆసుపత్రి సిబ్బంది శ్రావణి, సూరిబాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -గోకవరం

తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు తెలిపారు. మండలంలోని కామరాజుపేట పంచాయతీ పరిధిలో కామరాజుపేట, జగన్నాథపురం గ్రామాల్లో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తొలుత పార్టీ జెండాను అవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను, జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి హామీలిచ్చారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆర్‌బికె, హెల్త్ క్లినిక్ సెంటర్‌లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జానపరెడ్డి సుబ్బారావు, నాయకులు దాసరి రమేష్, సుంకర వీరబాబు, సింబోతుల శ్రీనివాస్, శ్రీను, పిడుం సతీష్ కుమార్, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దాల

సీతానగరం : వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దాల కొండలరావు నియమితులయ్యారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని మూడు మండలాలకు ఎస్‌సి సెల్ అధ్యక్షులను నియమించామని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

బూరుగుపూడిలో టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - సీతానగరం

కోరుకొండ మండలం బూరుగుపూడిలోని ద్వారాకామయి కళ్యాణ మండపంలో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఎజెండా, ఉమ్మడి పార్టీ కార్యక్రమాలు, ఓటర్ల వెరిఫికేషన్ తదితర అంశాలపై చర్చించారు. టిడిపి రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణచౌదరి, జనసేన ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ ఇరు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పాల్గొని ఇంటింటా పర్యటించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను గురించి ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, సర్పంచ్ మెండే వెంకటరావు, ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, జడ్‌పిటిసి సభ్యులు, వైస్ ఎంపిపి, మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణగూడెం పిహెచ్‌సిలో 'బంగారు తల్లి'

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బంగారు తల్లి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై రిస్క్ గర్భిణులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్ కె.నిశిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది వి.పద్మ, డి.నరసమ్మ, ఎం.రాజశేఖర్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అభాగ్యులకు చేయూతనందించాలి

గోపాలపురం : ఆపదలో ఉన్న అభాగ్యులకు, వికలాంగులకు చేయుతను ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ శిల్పి, కరస్పాండెంట్ సిస్టర్ ఎల్సి అన్నారు. శుక్రవారం మండలంలోని వేలచింతలగూడెం గ్రామంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వారు మాట్లాడారు. దొమ్మేరులో ఆదరణ అంధుల ఆశ్రమం స్వచ్ఛంద సేవా సంస్థకు విద్యార్థులు, యాజమాన్యం తరుపున సేకరించిన విరాళాలు రూ.60 వేలను స్వచ్ఛంద సంస్థకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. .విద్యార్థులు సేవా దక్పథం కలిగి ఉండడం అభినందనీయమన్నారు.

మహేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - పెరవలి, దేవరపల్లి

దొమ్మేరు గ్రామానికి చెందిన దళిత యువకుడు బొంతా మహేంద్ర ఆత్మ హత్యకు కారకులైన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి డిమాండ్ చేశారు. శుక్రవారం ముక్కామలలోని తన నివాశంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. దళిత యువకుడు మతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల కార్మిక సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కె. మస్తాన్ డిమాండ్ చేశారు శుక్రవారం దుద్దుకూరులోని పికెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారను. వైసిపి ప్రభుత్వం అధికారంలో కొచ్చిన తర్వాత దళితుల మానప్రాణాలు విలువకు లేకుండా పోయిందన్నారు. దొమ్మేరులో మహేంద్ర మృతికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు.

కార్టూ'నిజం'

మీరలా అనగానే.. దొంగలు, రౌడీలు, రేపిస్టులు, లోఫర్లు,దాపర్లు, హంతకులూ వచ్చారు సార్..!!

నేరాలు ఘోరాలు

అసిస్టెంట్ లైన్‌మేన్‌పై దాడి

ప్రజాశక్తి-అమలాపురం

అసిస్టెంట్ లైన్‌మ్యాన్‌పై అల్లవరం మండలం బోడసకుర్రు పల్లెపాలెంకు చెందిన కొప్పాడి రవి వర్మ శుక్రవారం దాడి చేశాడు. విద్యుత్ బిల్లు సక్రమంగా చెల్లించకపోవడంతో డిలిస్ట్‌లో ఉండటంతో వినియోగదారునికి అయిదు రోజులు సమయం ఇచ్చారు. అయితే రవివర్మ వెనుక నుంచి అసిస్టెంట్ లైన్‌మ్యాన్‌పై దాడి చేయడంతో ఆయన స్పృహ కోల్పోయాడు. ఆయనను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం వారు తెలిపిన వివరాలు ప్రకారం.. ర్యాలీ శివారు బుల్లి రేవుకు చెందిన వనచర్ల చిన్న బూరయ్య ఈనెల 16న రాత్రి బహిర్భూమికి వెళ్లాడు. అయితే అతను తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇంటి వద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. శుక్రవారం అతని భార్య జువ్వాలమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

గాయపడిన కార్మికుని మృతి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కొప్పవరం గ్రామానికి చెందిన పెయింటింగ్ కార్మికుడు దోనం వెంకట రావు (52) శుక్రవారం మతి చెందాడు. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం ఈనెల 9న ఉదయం హుస్సేన్‌పురంలో పెయింటింగ్ పనికి వెంకట రావును కాకినాడ రూరల్ సర్పవరం గ్రామానికి చెందిన మేస్త్రీ నాగు పనికి తీసుకుని వచ్చారు. అయితే నిచ్చెనపై నిలబడి గోడకు పేపర్ కొడుతుండగా జారిపడి వెంకట రావు గాయపడ్డాడు. వెంటనే అతనిని చికిత్స నిమిత్తం కాకినాడ తరలించగా ఆయన చికిత్స పొందుతూ శుక్రవారం మతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో సామర్లకోట పోలీసులు వెంకటరావు మతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుళ్లిన మృతదేహం స్వాధీం

ప్రజాశక్తి-పెద్దాపురం

పెదరాజు చెరువు సమీపంలో కళింగల వద్ద శుక్రవారం కుళ్లిపోయిన స్థితిలో ఒక మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. స్థానిక పాత పెద్దాపురనానికి చెందిన బర్ల సింహం(52) మూడు రోజుల క్రితం పనిలోకి వెళుతున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. అతను తిరిగి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో శుక్రవారం మృతదేహం లభ్యమయ్యింది. సిఐ రవికుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.ఈ మృత దేహాన్ని కుటుంబ సభ్యులు సింహం మృతదేహంగా గుర్తించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ఎస్ఐ వి.సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎసిబికి చిక్కిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రూ.8 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు కాకినాడలో పట్టుబడినట్లు తెలిసింది. ఎల్ఆర్‌బిడి సర్టిఫికెట్ కోసం, మెంబర్ సర్టిఫికెట్ కోసం బయటి వ్యక్తి చిన్న ద్వారా సదరు బాధితురాలు నుంచి లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులకు చిక్కినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా శుక్రవారం రాత్రి సామర్లకోట తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్దాపురం డిఎస్‌పి లతా కుమారి, సామర్లకోట సిఐలు పర్యవేక్షించారు.

విద్యార్థులకు చెక్కును అందిస్తున్న డాక్టర్ వెంకటరమణ తదితరులు

చదువుతో పాటూ క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-మండపేట

చదువుతోపాటు క్రీడలలోనూ విద్యార్థులు రాణించాలని రేడియాలజిస్ట్ డాక్టర్ కాదా వెంకటరమణ సూచించారు. హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ (హెన్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రేరణ కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సంద్భంగా రేడియాలజిస్ట్ డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ జీవితాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవడం విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు వ్యక్తిత్వ, సామాజిక, మానసిక వికాస నిపుణుడు అల్లూరి సురేంద్ర మాట్లాడుతూ మానసిక వికాసానికి పాఠ్యపుస్తకాలతో పాటుగా సమకాలీన పరిస్థితులను ఆకళింపు చేసుకోవాలని విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాల కొనుగోలుకు కళాశాల గ్రంథాలయానికి రూ.50 వేలవిరాళాన్ని డాక్టర్ కాదా ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.ఆనందరావు, లెక్చరర్లు కె.శ్రీనివాసరావు, ఎన్ఎస్‌వి.కిరణ్‌కుమార్, జె.నెహ్రూనాయక్, మలిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఎం.వి.ఆర్.ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో కంసాలమామిడి ఏరియా, పల్లపవీధిలో నిర్మిస్తున్న సిసి రోడ్లు పనులను గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ సిసి రోడ్లు నిర్మాణానికి అమలాపురం ఎంపీ చింతా అనురాధ ఎంపీ ఫండ్స్ నుంచి రూ.10లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సింగంపల్లి దుర్గ శ్రీను, రొక్కాల నాగేశ్వరరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

నాగుల చవితి వేడుకలు

ప్రజాశక్తి-యానాం

నాగుల చవితిని భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం యానాం పట్టణ పరిధి పొలాల్లో ఉన్న పుట్టల వద్ద భక్తులు పాలు, కోడి గుడ్లు, తేగ,బుర్ర గుంజు, చలివిడి నైవేద్యంగా సమర్పించారు. చిన్నా రులు, యువకులు పుట్ట వద్ద బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఆయా గ్రామాల యువకులు ముందుగానే పుట్టల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు.

బోటు దగ్ధం ఘటనపై ఫిర్యాదు

ప్రజాశక్తి-యానాం

నియోజకవర్గ శివారు సావిత్రినగర్‌కు చెందిన కామాడి భైరవస్వామికి సంబంధించిన బోటు ఈ నెల 15న గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం బాధితుడు సావిత్రి నగర్ మత్స్యకారులతో కలిసి సిఐ షణ్ముగానికి ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని బోటు దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.అనంతరం ఆర్ఎఒ మునిస్వామిని కలిసి ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఎల్ఎ

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-పిఠాపురం

సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా అందించిన ట్యాబ్‌లను ఎంఎల్ఎ పెండెం దొరబాబు తన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మండలంలో వినికిడి లోపం ఉన్న ఐదుగురు విద్యార్థులకు ఈ ట్యాబ్‌లు అందజేశామని, వీటి సాయంతో సులభంగా విద్య నేర్చుకోవడానికి వీలవుతుందన్నారు. వికలాంగుల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు ఆర్‌వి.ప్రసాద్, కేటి నారాయణ దాసు, భవిత సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి, కరప

18 ఏళ్లు నిండిన వారు తప్పకుండా ఓటును నమోదు చేసుకోవాలని తహశీల్దారు ప్రసాద్ తెలిపారు శుక్రవారం వివిఎస్ విద్యాసంస్థల్లో ఉన్న కాలేజీలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 01.01.24 నాటికి 18 ఏళ్ల నుంచి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకుని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. దేశ పరిపాలన శాసించే హక్కు విద్యార్థులకు ఉందని తెలిపారు. కరప మండలం పెనుగుదురులో తహశీల్దారు పొన్నమండ శ్రీనివాసరావు ఫిజియోథెరపీ కాలేజీలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఎంతో విలువైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ ప్రకాష్ పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంతోనే పేదలకు మేలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అద్దంకివారిలంకలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పాల్గొని పార్టీ నాయకులతో ఇంటింటా తిరిగి ప్రజల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పేదలకు మేలు జరుగుతుందన్నారు. పేదల సమస్యలను తెలుసుకునేందుకు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను, ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం అద్దంకివారిలంకలో జలజీవన నిధులు రూ.42 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎంఎల్‌సి తోట శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ మూర్తి, గ్రామ సర్పంచ్ నాతి గవరయ్య , వైస్ ఎంపిపి సాకా శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు గొలకోటి రామకష్ణ, కొండేటి వెంకన్న తదితరులు, పాల్గొన్నారు.

సచివాలయ సేవలను ప్రజలకు చేరువ చేయాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించే సేవలను మరింత చేరువ చేయాలని ఎంపిడిఒ కె.కామేశ్వరరావు సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలు నందు సచివాలయ సిబ్బందితో అయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వ్యవస్థ ద్వారా అందిస్తున్న సేవల్లో భాగంగా జగనన్న ఆరోగ్య శ్రీ యాప్ డౌన్లోడ్, ఆడుదాం ఆంధ్రా ఈ సర్వీస్ అమౌంట్ రిపోర్ట్స్ ఎపి సేవా సర్వీసెస్, సచివాలయం సిబ్బంది హాజరు, రిపోర్ట్స్, అన్ని పథకాల పేమెంట్ అక్నాలెడ్జిమెంట్, జిఇఅర్ రిపోర్ట్స్ వెక్టర్ కంట్రోల్ పెండింగ్, ఒటిఎస్ పెండింగ్ రిపోర్ట్స్ వంటి అంశాలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుని వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-1 సుబ్రహ్మణ్యం, జూనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

65 మందికి ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

. అంగర పిహెచ్‌సి పరిధిలోనికపిలేశ్వరపురం శివారు నారాయణ లంక దుర్గాదేవి ఆలయం వద్ద శుక్ర వారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 65 మందికి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగంచేసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి, డాక్టర్ జివి.గీతాంజలి ఆధ్వర్యంలో పలు వ్యాధులకు సంబంధించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ గీతాంజలి మాట్లాడుతూ ప్రతి నెలా గర్భిణులను, చిన్నారులను, బిపి, షుగర్ పేషంట్లను, వద్దులను పరీక్షించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన గర్భిణులు, వద్దులు, బాలింతలకు ఈకార్యక్రమం ప్రాముఖ్యతను తదితర విషయాల పై ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ బి. రామారావు, హెల్త్ అసిస్టెంట్ వి.వెంకటేశ్వర్లు, ఎఎన్ఎంలు,104, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'జనసేన పోరాట ఫలితమే ఎల్ఐసి రోడ్డు'

ప్రజాశక్తి-రాజోలు

జనసేన పోరాట ఫలితంగానే రాజోలు ఎల్ఐసి రోడ్డు నిర్మించారని రాజోలు నియోజకవర్గ, జనసేన, టిడిపి సమావేశాల నిర్వహణ సమన్వయకర్త గుండుబోగుల పెద్దకాపు అన్నారు. శుక్రవారం ఎల్ఐసి రోడ్డు వద్ద జనసేన, టిడిపి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భగా పెద్దకాపు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు అధ్వానంగా ఉన్న ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో భాగంగా రాజోలు వచ్చినప్పుడు రోడ్డు దుస్థితిని చూసి 15 రోజుల్లో రోడ్డు వేయక పోతే తానే స్వయంగా వచ్చి ఎల్ఐసి రోడ్డు వేస్తాను అని అల్టిమేటం జారీ చేశారని అన్నారు. పవన్ హెచ్చరిక ఫలితమే ఎల్ఐసి రోడ్డుకు మోక్షం వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకురాలు కొత్తపల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చదలాడలో 'బేటీ బచావో -బేటీ పడావో'

ప్రజాశక్తి - పెద్దాపురం

ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దాపురం మండలం చదలాడలోని జెడ్‌పి హైస్కూల్లో బేటీ బచావో- బేటి పడావో సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో హెచ్ఎం ఎం.వెంకటరావు మాట్లాడుతూ బాలికల సంరక్షణలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆడపిల్లల విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ సదస్సులో ఉపాధ్యాయిని ఎం.మాణిక్య కుమారి, ఎఎన్ఎం ఎస్.రాఘవ, మహిళా పోలీస్ ఎస్.చిట్టితల్లి, అంగన్‌వాడీలు టీచర్లు దుర్గ, జాస్మిన్, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాలుగు రోజుల పాటు నిరసనలు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లను రేపటి నుంచి పరిశీలించి నిరసన కార్యక్రమాలు చేపడతామని టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు హాజరవ్వాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. జగ్గంపేట టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నెహ్రూ మాట్లాడారు. టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణలో భాగంగా నాలుగు రోజుల పాటు నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లలో పాదయాత్ర నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్త కొండబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

క్లాసుల డిజిటలైజేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి -కరప

జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వేళంగి శాఖా గ్రంథాలయంలో 5, 6, 7 తరగతుల విద్యార్థులకు విద్యావ్యవస్థలో డిజిటలైజేషన్ క్లాసులపై అవగాహన కల్పించినట్లు గ్రంథాలయ సేవకులు పివి.వెంకటరంగయ్య తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, గ్రామపంచాయతీ విధులు తదితర అంశాలపై విద్యార్థులకు తెలియజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వడ్లమూరి శ్రీరామారావు, పట్టా కృపారావు, అప్పారావు, విక్రమ్ పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిరోధంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సత్తమ్మ కాలనీలోని సాగర్ మున్సిపల్ హైస్కూల్లో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు వివాహాల వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్.వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో హెచ్ఎం కెవిఎంఎస్.ప్రసాద్, మహిళా పోలీసు కె.అరుణ తదితరులు ప్రసంగించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సులో టీచర్లు దేవి, ఇందిరా, స్నేహ, నూర్జహాన్ పాల్గొన్నారు.

20న రైతుబజార్ వద్ద అన్నదానం

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 20న ఆర్‌టిసి కాంప్లెక్స్ రైతుబజార్ ఆవరణలో భారీ ఎత్తున అన్నదానం నిర్వహిస్తున్నట్టు రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్లు ఎం.గోవిందరాజులు, పి.కృష్ణారావు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సావాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ అన్నదానంలో సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులతోపాటు మార్కెటింగ్ శాఖ ఎడి కెఆర్ఆర్.నాగేశ్వరరావు పాల్గొంటారన్నారు.

పరిహారాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 21న వ్యక్తిగత ఖాతాలకు జమ చేయబోయే నష్టపరిహారం నగదును సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సూచించారు. శుక్రవారం చొల్లంగిపేట, మట్లపాలెం కాలనీ, కొత్తూరు, రామన్నపాలెంలో నిర్వహించిన సభల్లో మాట్లాడారు. కాకినాడ, కాకినాడ రూరల్ నియోజకవర్గాలకు ఈ పరిహారం రాలేదని అన్నారు. ఒఎన్‌జిసి దేశవ్యాప్తంగా ఇప్పటివరకు పరిహారం ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేవన్నారు. ఆయిల్ కంపెనీల వల్ల సముద్రంలో మత్స్య సంపద కోల్పోవడం వల్ల వేట చేసినా ప్రస్తుతం డీజిల్ డబ్బులు రావడం లేదన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎంఎల్ఎను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత గంగాధర్, జెడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, సర్పంచ్ పినపోతు కామేశ్వరరావు, కొపనాతి నాగరాజు, ఎంపిటిసి తణుకు వరలక్ష్మి, సత్తిబాబు, మైదు హరిబాబు, మాతరాజు, లంకే రాముడు, అన్నవరం, అంజిబాబు, రత్నకుమారి, చలపతి, శ్రీనివాసరెడ్డి, కొల్లు శ్రీనివాస్, పొన్నాడ భైరవ మూర్తి చందు, వెంకట్, అంగాడి నారాయణరావు పాల్గొన్నారు.

హెచ్ఎంలతో ఎంఇఒ సమీక్ష

ప్రజాశక్తి -కరప

మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో ఎంఇఒ కెబి.కృష్ణవేణి పలు అంశాలపై సమీక్షి నిర్వహించారు. స్కూల్ ఆవాసంలో ఒకే వయస్సు పిల్లలకు అవసరమైన వివిధ రకాల వస్తువులు, బెంచీలు, కుర్చీలు, పిల్లల హాజరు మొదలగు వాటిపై నివేదికలు సమర్పించాలని ఎంఇఒ ఆదేశించారు. ఎంఇఒ-2 పి.సత్య నారాయణ, కంప్యూటర్ ఆపరేటర్ వి.అనంతలక్ష్మి, కో ఆర్డినేటర్ జి.చంద్రలేఖ, రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు.

ఏకలవ్యుని విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పిఠాపురం

పిఠాపురంలో ఏర్పాటు చేసిన ఏకలవ్యుడి విగ్రహాన్నిశుక్రవారం ఎంఎల్‌సి కె.రవిబాబు, ఎంఎల్ఎ పి.దొరబాబు ఆవిష్కరించారు. అనంతరం ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన సభలో ఎంఎల్‌సి రవిబాబు మాట్లాడుతూ ఏకలవ్యుడి విగ్రహాన్ని అవిష్కరించడం ఆనందదాయకం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 32 లక్షల మంది గిరిజనులు ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న ఆదివాసీలను అక్కున చేర్చుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతి వీరబాబు, ఎస్.వెంకటరమణ, రాంబాబు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మల్లిసాలలో వైసిపికి చెందిన వార్డు సభ్యులు ఇంజరపు దుర్గారావు, మేరీ దంపతుల ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. శుక్రవారం మల్లిసాలలో మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ దళితుల ఓట్లతో గద్దెనెక్కి దళితులను అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పైడిపాల సూరిబాబు, కన్న బాబు, అడపా భరత్ బాబు, కొత్త కొండబాబు, సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం, లక్ష్మణరావు, ఎంపిటిసి కానవరెడ్డి రామకృష్ణ, రేఖ బుల్లిరాజు, పైడిపాల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరం పై దాడి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వెలిచేరు గ్రామ శివారు శుక్రవారం పేకాట శిబిరంపై ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.11,70 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'సేవ్ ద పీపుల్' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-అమలాపురం

సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్ర వారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు సేవ్ ద పీపుల్ ఆర్గ నైజేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ.40వేల చెక్కును ఐఐఐటీ విద్యార్థినికి అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రపురం మండలం నరసాపురపేటకు చెందిన రెడ్డి రాజరాజేశ్వరి తల్లిదండ్రులను కోల్పోయి అనాథిగా జీవిస్తూ టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ఉచిత సీటు సంపాదించిందని, ఆ విద్యార్థినికి ఆర్థికపరమైన సాయాన్నిఅందించి చదువులకు సేవ్ ది పీపుల్ ట్రస్ట్ అన్ని విధాల ప్రోత్స హించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత సంస్థలో సభ్యులు తిరుమల రెడ్డి విద్యార్థినికి రూ.40 వేల చెక్కును కళాశాల ఫీజు నిమిత్తం అందించారని అన్నారు. సేవ్ ద పీపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 34 మంది పేద విద్యార్థులను చదివిం చడం, సంస్థ చేస్తున్న కషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సేవ్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, నవ్య, దుర్గ , సుమ, రమ్య, గణేష్, రమేష్, లక్ష్మి పాల్గొన్నారు.

కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా చెక్కు అందజేస్తున్న దృశ్యం

సమిష్టిగా కులగణన సర్వేను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సిబ్బంది అంతా సమిష్టిగా పనిచేసే కుల గణన సర్వేను పూర్తి చేయాలని ఎంపిడిఒ నాతి బుజ్జి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శులతో, వెల్ఫేర్ అసిస్టెంట్లతో, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆమె సమావేశం నిర్వహించారు. నాతి బుజ్జి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న ఇకెవైసిలను త్వరితగతిన పూర్తి పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇ స్వరీసెస్ సొమ్ము, మరియు ఒటిఎస్ సొమ్ము వెంటనే జమ చేయాలని డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు. ప్రతి వాలంటీర్‌తో పాటు సచివాలయ సిబ్బంది సమిష్టిగా కుల గణన సర్వే చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మ్యాజిక్ సోక్ పిట్స్ మంజూరు అయిన లబ్ధిదారుల చేత సోక్ పిట్ ల నిర్మాణము ప్రారంభించి పూర్తి చేయించాలన్నారు. ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులకు, మరియు గ్రామ సచివాలయ సిబ్బందికి తగు సూచనలు జారీచేశారు. సమావేశంలో ఇఒపిఆర్‌డి డి.శ్రీనివాసరావు, ఎంఇఒ పి.వి.ప్రసాదరావు, మండల పరిషత్ పరిపాలనాధికారి టివి.సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యంత్రాల సాయంతో వరికోతలు

తుఫాను ప్రభావంతో రైతులు అప్రమత్తం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం తీవ్ర వాయిగుండంగా మారడంతో రైతులు అప్రమత్తమ య్యారు. దీంతో వరి కోత యంత్రాలను ఉపయోగించి రైతులు ముమ్మరంగా వరి కోతలు ప్రారంభించి ధాన్యాన్ని వరి చేలు నుంచి బయటకు తీసుకొస్తున్నారు. సాంప్రదాయ కోతలు వల్ల ధాన్యం సేకరణ మరింత ఆలస్యం అవుతుందని ఆలోచించిన రైతులు హార్వెస్టర్లతో కోతలు ప్రారంభించారు. కె.గంగవరం మండలంలోని 15 వేల ఎకరాలలోనూ, రామచంద్రపురం మండలంలోని 17వేల ఎకరాల్లోనూ వరి సాగు అవుతోంది. తొలకరి పంటలు కోత దశ చేరుకుని వారం రోజులైనా తుఫాను ప్రభావంతో రైతులు కొంత ఆలస్యంగా వరి కోతలు ప్రారంభించారు. అయితే ఆధునిక యంత్రాల ద్వారా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని వరి చేల నుంచి బయటకు తీసుకొచ్చే అవకాశం ఉండడంతో అధిక సంఖ్యలో హార్వెస్టర్లను ఉపయోగించి వరి కోతలు ప్రారంభించారు. సుమారు 20 శాతం వరి కోతలు పూర్తి కాగా మరో వారం రోజుల్లో 50 శాతం మేరకు పూర్తవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఇదే సమయంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తే తమకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని రైతుల అభిప్రాయపడుతున్నారు.

హార్వెస్టర్ల సాయంతో వరి కోతల కోస్తున్న దృశ్యం

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
O.S. No. 275/2021

Between:
నాగళ్ళ అప్పారావు ...వాది
మరియు
రాయుడు శ్రీను ...ప్రతివాది

ప్రతివాది :
రాయుడు శ్రీను, తండ్రి: కృష్ణ, వయస్సు 34 సం॥లు, తాపిమేస్త్రి, డో.నెం. 6-54, శ్రీరామపురం, యు. కొత్తపల్లి మండలం.

పై నెంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు సమన్లు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 20-11-2023** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది. 20-11-2023వ సం॥రం తేదీని ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా : 20-11-2023

మేరుగు రాజారావు
సి.హెచ్. రమణి, అడ్వకేట్స్
పిఠాపురం. సెల్: 9440522671

దస్తావేజు పడిపోయినది

నా ది. 01-07-1992వ సంవత్సరం తేదీ గల ద.నెం. 2079/1982 రు గల ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ కాపీ తీయించు నిమిత్తం నేను ది. 7-11-2023వ తేదీన గొల్లప్రోలులో మా ఇంటి నుండి మెయిన్‌రోడ్డులో జిరాక్స్ షాపునకు బండిపై వెళుతుండగా సదరు దస్తావేజు పెట్టిన సంచి దారిలో ఎక్కడో బండి నుండి జారిపడిపోయినది. చుట్టుప్రక్కల వెతికిననూ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

అందజేయవలసిన చిరునామా:

కడారి రామ సూర్యనారాయణ
తండ్రి: సుబ్బారావు, 6-9, కొత్తపేట
గొల్లప్రోలు, గొల్లప్రోలు మండలం
సెల్: 9949136286

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తాడేపల్లిగూడెం
I.A. 120/2021 in O.S. 130/2021

మధ్య:
యడ్ల వెంకటేశ్వరరావు, S/o. తాతబ్బాయి, హిందూ, పురుషుడు, వయస్సు 49 సం॥లు, వ్యాపారం, R/o. D.No. 3-177/1, కోమటి వారి వీధి, దర్శిపర్రు, పెంటపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా. -పిటీషనరు/వాది
Vs
1. టపా సత్యనారాయణ @ పండు, S/o. లేటు వెంకట రమణ, హిందూ, పురుషుడు, వయస్సు 42 సం॥లు, వ్యవసాయం, R/o. త్యాజంపూడి, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
2. దుగ్గిన రాధ, W/o. ప్రసాద్, హిందూ, స్త్రీ, వయస్సు 44 సం॥లు, గృహిణి, R/o. ఈ-సేవ ఎదురుగా, దేవరపల్లి, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా. -రెస్పాండెంట్స్/ప్రతివాదులు

పిటీషనరు/వాది తరపు దాఖలు చేసిన పత్రికా ప్రకటన కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం U/O 5 Rule 20 CPC

పై నంబరు పిటీషను/దావాలో 2వ రెస్పాండెంట్/ప్రతివాది అయిన దుగ్గిన రాధ గారు, పిటీషను నోటీసు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా సబ్‌స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం ప్రకటన చేసినారు. కావున మీరు **ది. 5-12-2023 తేదీన పగలు 10.30 ని॥లు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు వాజ్యము నందు సంజాయిషీ తెల్పవలెను. లేనియెడల మీపై పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానం చేసి తదుపరి చర్యలు చేపట్టగల వారని యిందుమూలంగా తెలియజేయడమైనది.

శిరిగినీడి విజయకృష్ణ
అడ్వకేటు అండ్ నోటరీ
Ex. అడిషనల్ పి.పి.,
తాడేపల్లిగూడెం
తాడేపల్లిగూడెం
17-11-2023 సెల్: 9440111251

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తాడేపల్లిగూడెం
O.S. 130/2021

మధ్య:
యడ్ల వెంకటేశ్వరరావు, S/o. తాతబ్బాయి, హిందూ, పురుషుడు, వయస్సు 49 సం॥లు, వ్యాపారం, R/o. D.No. 3-177/1, కోమటి వారి వీధి, దర్శిపర్రు, పెంటపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా. -వాది
Vs
1. టపా సత్యనారాయణ @ పండు, S/o. లేటు వెంకట రమణ, హిందూ, పురుషుడు, వయస్సు 42 సం॥లు, వ్యవసాయం, R/o. త్యాజంపూడి, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
2. దుగ్గిన రాధ, W/o. ప్రసాద్, హిందూ, స్త్రీ, వయస్సు 44 సం॥లు, గృహిణి, R/o. ఈ-సేవ ఎదురుగా, దేవరపల్లి, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా. -ప్రతివాదులు

పిటీషనరు/వాది తరపు దాఖలు చేసిన పత్రికా ప్రకటన కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం U/O 5 Rule 20 CPC

పై నంబరు దావాలో 2వ ప్రతివాది అయిన దుగ్గిన రాధ గారు, దావా సమన్లు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా సబ్‌స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం ప్రకటన చేసినారు. కావున మీరు **ది. 5-12-2023 తేదీన పగలు 10.30 ని॥లు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు వాజ్యము నందు సంజాయిషీ తెల్పవలెను. లేనియెడల మీపై పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానం చేసి తదుపరి చర్యలు చేపట్టగల వారని యిందుమూలంగా తెలియజేయడమైనది.

శిరిగినీడి విజయకృష్ణ
అడ్వకేటు అండ్ నోటరీ
Ex. అడిషనల్ పి.పి.,
తాడేపల్లిగూడెం
తాడేపల్లిగూడెం
17-11-2023 సెల్: 9440111251

PUBLIC NOTICE

This public notice issued on instructions of my client Sri. Ayinaparthi Veera Swamy, S/o (Late) Mutyalu, Resident of Antharvedi Devasthanam, Sakhinetipalli Mandal, Konaseema.Dist.,

My Client Obtained the below ancestral Scheduled Property as Partition by 1.him and 2. Ayinaparthi Veeresh S/o(Late)Mutyalu., and his sisters 3.Godugupati Kanakadurga, W/o. Gopala Krishna., 4. Ganti Padma, W/o Srinu.

In this concerned deceased person who is father of Party-1 to 4. Their Father died approximately 20Years (Twenty Years) ago, They could not applied for the Death Certificate, and Obtained Non-Availability Certificate and they got it at 17/07/2023. And They couldn't applied the Family Member Certißicate from the revenue authorities by lack of knowledge. There is no wilful latches.

This notice issued on behalf my client, that who are mentioned in this publication are the only legal representatives, no of others for no-claim regarding, so any objections or obligations have please contact me with in 15days of this notice in written and published. No other Claims should be entertained.

Scheduled Property: Antharvedi, Antharvedi Devasthanam Gram Panchayat Area, Sakhinetipalli Mandal. RS No.1029/11 Total Extent Ac.00-54Cents With Piece and Parcel of Ac.00-41/2, with in the boundaries of-
EAST : Road, **SOUTH:** Land of Kothapalli Venkata Lakshmi & Others, **WEST:** Land of Rudraraju Ranadheer Varma & Others, **North:** Land of Ayinaparthi Veeresh.

KOLLI SANJEEV KUMAR, Advocate,
H.No. 2-5-13. 3rd Ward,
Kovvur Town & Mandal,
East Godavari Dist., A.P. PIN 534350